మినీ కధ

# ఓ పెళ్ళి కథ

వసంతభాను

"రాధా"

"ఊఁ....."

"ఈ అందమైన తోటా, ఈ ఏకాంతం, నీ సోయగాన్ని మరింత ఎక్కువ చేసి నన్ను పిచ్చివాణ్ని చేస్తున్నాయి రాధా!"

"ఊఁ!?"

"ఏదీ, నీ లేత పెదవుల్ని ఒక్క..."

"గోపీ!!"

"ఏఁ....ఏమైంది రాధా?"

"వద్దు గోపీ ... పెళ్ళయే దాకా మనం పవిత్రంగా వుండాలి....నే వెళ్తున్నాను.

మళ్ళీ రేపు సాయంకాలం కలుసుకుందాం."

ం ం ం

"రాధా"

"ఊఁ...."

"మనం తర్వగా పెళ్లి చేసుకోవాలి రాధా. నేను ఈ వేళే మీ నాన్నగారితో..

"గోపీ!"

"ఏం రాధా?"

"అహఁ! ... మనం కొన్నాళ్ళు ఆగాలి గోపీ."

"అదేమిటి రాధా?!."

"అవును గోపీ .... ముందు మన చదువులు పూర్తి కావాలి."

"రాధా!! .... హుఁ అన్నాళ్లు నీకు దూరంగా ఎలా బ్రతకను రాధా?"

"ఓహ్ గోపీ! అటువంటి ఆలోచనలు రానీకు. మన ప్రేమ పవిత్రమైంది. మన మనసులు ఏనాడో కలిసిపోయాయి. అంతకన్నా మనకికకేం కావాలి? పెళ్ళయ్యే దాకా యిలా పవిత్రంగా వుండడమే నా కిష్టం!"

ం ం ం

"రాధా!"

"ఊఁ...."

"పవిత్రమైన ప్రేమకు మనసులు కలవాలి"

"అవును గోపీ. మనసులు కలవాలి, వలపులు పంచుకోవాలి!"

"అవును రాధా! నువు చెప్పింది నిజం.

శారీరకమైన కోర్కెలను పవిత్ర ప్రేమలో స్థానం లేదు రాధా!!"

"ఓహ్ గోపీ! ఎంత చక్కగా చెప్పావ్!"

"రాధా"

"ఊఁ....చెప్పు గోపీ."

"పవిత్రమైన ప్రేమని సంసారం, పిల్లలు అనే శారీరక సంబంధాలు ప్రాతిపదికలుగా గల పెళ్ళిలోకి దించి అపవిత్రం చెయ్యకూడదు రాధా! ప్రేమ పెళ్లితో ముగియకూడదు. మన ప్రణయం ఎప్పటికీ ఇలాగే సాగిపోవాలి."

ం ం ం

"గోపాలానికి, చి॥ సౌ॥ రాధ వ్రాసి..

ఓరి గోపాలం! ఇంత హఠాత్తుగా పెళ్లి చేసుకుంటే ఎలా రా నాయినా? నెలాఖరు రోజుల్లో అప్పెవడిస్తాడనుకున్నావ్ నీ బాబు! ఆయ్‌ఁ!....ఆఁ మేస్తారూ, ఇదో మిమ్మల్నే. హలో.. హలో....హలో...."

*